పెనమలూరు

• పెనమలూరు • గన్నవరం

నారా లోకేశ్‌కు శుభాకాంక్షలు

కేకు కోస్తున్న బోడే వెంకట్రామ్, పక్కన తెదేపా నాయకులు

పెనమలూరు, న్యూస్‌టుడే : తెదేపా జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నారా లోకేశ్ నియమితులు కావడంపై పెనమలూరు నియోజకవర్గ తెదేపా నాయకులు హర్షం వ్యక్తం చేశారు. తెదేపా నియోజకవర్గ కార్యాలయంలో గురువారం పార్టీ నేత బోడే వెంకట్రామ్ ఆధ్వర్యంలో కేకు కోసి లోకేశ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. నేతలు వెలగపూడి శంకరబాబు, కోయ ఆనంద్, దేవినేని రాజా, తుమ్మలపల్లి హరికృష్ణ, శాంతి శివరాంప్రసాద్, పీతా గోపీచంద్, అనంతనేని ఆజాద్, నెరుసు సతీష్ యార్లగడ్డ సుచిత్ర తదితరులు పాల్గొన్నారు.

ఉయ్యూరు గ్రామీణం, న్యూస్‌టుడే : తెదేపా జాతీయ ఉపాధ్యక్షుడిగా నియమితులైన వైవీబీ రాజేంద్రప్రసాద్‌ను ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు గురువారం అభినందించారు.

వైవీబీని సత్కరిస్తున్న నేతలు

వైభవంగా శాంతి కల్యాణం

అవనిగడ్డ, న్యూస్‌టుడే: మాస శివరాత్రిని పురస్కరించుకుని స్థానిక రాజరాజేశ్వరీ సమేత రాజశేఖరస్వామి వారి దేవాలయంలో గురువారం శాంతి కల్యాణం నిర్వహించారు. అన్న సమారాధన నిర్వహించారు.

ఇందిరానగర్‌లో వైద్య పరీక్షలు

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు సూచనల మేరకు ఇందిరానగర్‌లో గురువారం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. బాపులపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ప్రజలకు మధుమేహం, రక్తపోటుకు సంబంధించిన వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో తెదేపా గ్రామ అధ్యక్షుడు శ్రీను, సహకార సంఘం చైర్మన్ నాగేశ్వరరావు, నాయకులు రాజేశ్వరరావు, వేణుగోపాల్, కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

చెరువుకు మోక్షం కలిగేనా..

నిడమానూరు, రామవరప్పాడు, న్యూస్‌టుడే

నిడమానూరు పంచాయతీకి దశాబ్దాల కిందట తాగునీటి అవసరాల నిమిత్తం 3 ఎకరాలను దాతలు దానంగా ఇచ్చారు. దాంతో ఆ చెరువుకు బాపిరాజు చెరువని పిలుస్తారు. కాలక్రమేణా ఆ చెరువు వాడుకలో లేకపోవడంతో వ్యర్థాలతో పూడుకుపోయింది. ఈ స్థలంలో సుమారు ఎకరం విస్తీర్ణంలో బ్రహ్మాంగారి, వరసిద్ధి వినాయకుని ఆలయాలు, వెటర్నరీ ఆసుపత్రి నిర్మించారు. వీటితో పాటు ముగ్గురు రేకుల షెడ్డు వేసుకుని నివసిస్తున్నారు. తాజాగా ఆలయానికి సంబంధించిన భవనం నిర్మించేందుకు సిద్ధమవ్వగా పంచాయతీ అధికారులు అడ్డుకుని నోటీసులు ఇచ్చారు.

★ **కూటమి పాలనలో..:** ఏళ్ల తరబడి చెరువును కాపాడేందుకు ఎన్ని ప్రయత్నాలు చేసినా అవి ముందుకు సాగలేదు. వైకాపా హయాంలో పంచాయతీ తరపున సేకరించిన చెత్తను ఇందులోనే పడేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చెరువులో పూడిక తీయించి, సుమారు 500 ట్రిప్పులకు పైగా వ్యర్థాలను తొలగించింది. గ్రామంలో నీరు బయటకెళ్లేందుకు రూ.25 లక్షలతో చెరువు చుట్టూ డ్రెయిన్ నిర్మించారు. చెరువు స్థలంలో ఉన్న మూడు

ఆక్రమణలు తొలగించిన ప్రాంతం ఇదే..

ఇళ్లను తొలగించారు. ఏళ్లుగా నివసిస్తున్న వారు ఇబ్బందులు పడకుండా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఆదేశాలతో వారికి నున్నలో ఇళ్ల స్థలాలు కేటాయించారు.

నిధులు ఇచ్చేందుకు..: ఆలయ భవనం అడ్డుకున్న స్థలంతో పాటు మూడు ఇళ్లు తొలగించిన ప్రాంతం సుమారు 40 సెంట్లను పంచాయతీ అధికారులు చదును చేశారు. ఖాళీగా ఉంటే మళ్లీ కబ్జాకు గురవుతుందేమోనని గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. గ్రామంలో సుమారు 20 వేల మంది నివసిస్తున్నారు. గ్రామంలో ఒక్క పార్కు లేదు. దీంతో ఆ స్థలంలో పార్కుతో పాటు ఓపెన్ జిమ్ నిర్మిస్తే నిధులు ఇచ్చేందుకు దాతలు సిద్ధంగా ఉన్నారు. మిగిలిన చెరువు చుట్టూ 400 మీటర్ల వాకింగ్ ట్రాక్ నిర్మించుకోవచ్చు. అలా చేయడం వల్ల కబ్జాకు గురి కాకుండా ఉంటుంది. ప్రజాప్రతినిధులు, అధికారులు పరిశీలించి ఈ దిశగా అడుగులు వేయాలని ప్రజలు కోరుతున్నారు.

ఆక్రమణలు తొలగించాం : చెరువులో ఇటీవల నిర్మిస్తున్న నిర్మాణాలను ఆపాం. అక్కడ ఉన్న మూడు ఇళ్లను తొలగించాం. చెరువు చుట్టూ డ్రెయిన్ నిర్మించాం. పంచాయతీ స్థలం కబ్జా కాకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నాం.
- నరసింహారావు, నిడమానూరు పంచాయతీ కార్యదర్శి

బాలికల వసతి గృహానికి విరాళం

నిర్వాహకులకు చెక్కు ఇస్తున్న దాతలు

పెనమలూరు, న్యూస్‌టుడే : కమ్మ వారి సేవా సమితి గ్రేటర్ విజయవాడ ఆధ్వర్యంలో పెనమలూరులోని విద్యాలయ చిల్డ్రన్ హోమ్ ఫర్ గర్ల్స్(కమ్మ బాలికల వసతి గృహం) నిర్వహణకు ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నానికి చెందిన సోదరులు అబ్బూరి వెంకట్, రామకృష్ణ, సతీష్ గురువారం రూ.లక్ష విరాళం అందజేశారు. తమ తల్లిదండ్రులు అబ్బూరి సాంబశివరావు, రమాదేవి జ్ఞాపకార్థం ఈ మొత్తాన్ని అందజేసినట్లు చెప్పారు. వసతి గృహాన్ని సందర్శించి నిర్వాహకులు జోసేరు వెంకట రామారావు, గుమ్మడి రామకృష్ణ, ఇతర ప్రతినిధులను అభినందించారు.

పనులు వేగవంతమయ్యేలా చర్యలు

కంకిపాడు గ్రామీణం, న్యూస్‌టుడే : కంకిపాడులో నూతనంగా నిర్మిస్తున్న పోలీసు స్టేషన్ భవనాన్ని ఎస్పీ విద్యాసాగర్ నాయుడు గురువారం పరిశీలించారు. ఇప్పటి వరకూ జరిగిన పనులు వేగవంతంగా జరిగాయని స్థానిక సీఐ మురళీకృష్ణ, ఎస్సై సందీప్‌లను అభినందించారు. మిగిలినవి వేగవంతంగా పూర్తి అయ్యేలా కృషి చేయాలని సూచించారు.

అధికారులతో చర్చిస్తున్న ఎస్పీ విద్యాసాగర్ నాయుడు

నిబంధనల మేరకు ధాన్యం కొనుగోళ్లు

కంకిపాడు గ్రామీణం, న్యూస్‌టుడే : ప్రభుత్వ నిబంధనల మేరకు మండలంలోని రబీ పంటకు సంబంధించిన ధాన్యం కొనుగోలు చేస్తామని పౌర సరఫరాల శాఖ డీఎం రామకృష్ణ అన్నారు. గురువారం మండలంలోని కోలవెన్నులో పర్యటించిన ఆయన రైతులతో మాట్లాడారు. అనంతరం స్థానిక వ్యవసాయ శాఖ అధికారులతో మాట్లాడి మిల్లర్లు ఎందుకు ధాన్యం కొనుగోలులో జాప్యం చేస్తున్నారో ఆరా తీశారు.

పవన్ కల్యాణ్‌పై అనవసర వ్యాఖ్యలు చేస్తే సహించం

మాట్లాడుతున్న రజక కార్పొరేషన్ డైరెక్టర్ గణేష్

పోరంకి, న్యూస్‌టుడే : జోడే రామచంద్ర యాదవ్ నిరాహార దీక్షలో పవన్ కల్యాణ్‌పై తెలంగాణకు చెందిన శ్రీనివాస్ యాదవ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నామని రజక కార్పొరేషన్ డైరెక్టర్ తాతా పూడి గణేష్ అన్నారు. పోరంకిలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటువంటి వ్యాఖ్యలు మళ్లీ చేస్తే సహించే ప్రసక్తే లేదన్నారు. జనసేన నేతలు రాజు, మురళీ పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ విద్యార్థులకు ఉద్యోగాలు

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: గన్నవరం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల వార్షికోత్సవం, జాబ్ అచీవర్స్ డేను గురువారం నిర్వహించారు. ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కళాశాలలో నాలుగు విభాగాలకు చెందిన మొత్తం 132 మంది ఫైనల్ ఇయర్ విద్యార్థులు ప్రముఖ సంస్థల్లో ఉద్యోగాలకు ఎంపిక కావడంతో 100 శాతం ప్లేస్‌మెంట్లు నమోదయ్యాయి. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులకు ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు నియామకపత్రాలు అందజేసి అభినందించారు. కృషి, పట్టుదలతో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు. మే నుంచి హెచ్‌సీఎల్ ద్వారా విద్యార్థులకు ఉచితంగా ఏఐ శిక్షణ ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. కళాశాలలో మౌలిక వసతులు మెరుగుపరుస్తామన్నారు.

విద్యార్థులతో ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

19న రహదారి అభివృద్ధికి శంకుస్థాపన

పెనమలూరు, న్యూస్‌టుడే : గోసాల- మద్దూరు రహదారి అభివృద్ధి పనులకు మార్గం సుగమమైంది. సుమారు ఏడేళ్ల నుంచి ప్రయాణికులు పడిన వెతలకు త్వరలో తెరపడనుంది. ఈ రోడ్డు అభివృద్ధి పనులకు ఈ నెల 19న శంకుస్థాపన చేయనున్నారు. దీనికి గానూ రూ.6 కోట్ల నిధులు మంజూరయ్యాయి. గోసాల కూడలి నుంచి 2.4 కి.మీ. మేర ఆయిదున్నర మీటర్ల వెడల్పు, అక్కడి నుంచి 3 కి.మీ. వరకూ 3.7 మీటర్ల వెడల్పుతో రహదారిని అభివృద్ధి చేయనున్నారు. ఇటీవల గోసాల కూడలి నుంచి వంతెన వరకూ ఉన్న ఆక్రమణలను తొలగించడంతో ఈ రహదారి వెడల్పునకు సౌకర్యం ఏర్పడింది. ఈ రహదారి అభివృద్ధి పూర్తయితే కరకట్ట నుంచి గన్నవరం, కంకిపాడు వైపు వెళ్లే వారికి దూరం తగ్గుతుంది.

ఉయ్యూరు మున్సిపల్ కమిషనర్ బదిలీ

ఉయ్యూరు, న్యూస్‌టుడే : ఉయ్యూరు మున్సిపల్ కమిషనర్ జాస్తి రామారావు బదిలీ అయ్యారు. కొద్ది నెలల కిందట ఉయ్యూరు కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఆయన్ను తెనాలి మున్సిపాలిటీ అసిస్టెంట్ కమిషనర్‌గా బదిలీ చేస్తూ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ అండ్ డైరెక్టర్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. విజయవాడ నగరపాలక సంస్థలో శానిటరీ ఇన్‌స్పెక్టర్‌గా పని చేస్తున్న ఎం.సుభాస్ చంద్రబోస్‌ను ఉయ్యూరు మున్సిపల్ కమిషనర్‌గా నియమించారు.

అదుపు తప్పి.. కిందపడ్డ డ్రోన్

అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా గురువారం కానూరు వివాన్ హైరైజ్ బిల్డింగ్‌లో ఫైర్ సిబ్బంది డెమో నిర్వహించారు. ఇందులో భాగంగా డ్రోన్ ద్వారా ఐహుళ అంతస్తుల భవనంలో అగ్ని ప్రమాదం జరిగినప్పుడు

మంటలు ఆర్పే ప్రక్రియ చేస్తున్నప్పుడు హఠాత్తుగా డ్రోన్ గోడకు తగిలి అదుపు తప్పి కిందపడింది. దీంతో అక్కడున్న వారు కంగారు పడి పరుగులు తీశారు. **- ఈనాడు, అమరావతి**



ప్రథమ వర్ధంతి

ప్రేమ, మంచితనం, మానవత్వం మూర్తీభవించిన మహోన్నత వ్యక్తి, మా భవిష్యత్తు కొరకు అహర్నిశలు కృషి చేసిన మీరు లేని లోటు తీర్చలేనిది. మీరు మా నుండి దూరమై ఏడాది గడిచినప్పటికీ, మీ మధుర స్మృతులు మా వెన్నంటే ఉన్నాయి. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ..

శ్రీ గారపాటి నాగభూషణరావు గారు
ఆకునూరు Rtd. H.M

భార్య
గారపాటి రుక్మిణిలక్ష్మీబాయి

కుమార్తె: తోటపల్లి శుభశ్రీ అల్లుడు: తోటపల్లి కోటేశ్వర గౌతమ్
మనుమడు: అద్వైత్ మనుమరాలు: వేదజ
తమ్ముడు: గారపాటి కోటేశ్వరరావు మరదలు: అన్నపూర్ణ (లేటు)
మరియు కుటుంబ సభ్యులు

సంవత్సరీకరణ: ది. 17-04-2026 శుక్రవారం ఆకునూరులో మా స్వగృహము నందు జరుగును. ✆ 79937 82258, 79899 56428

మహారాజశ్రీ ఆరవ అదనపు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) విజయవాడ వారి కోర్టు నందు
E.P. No.7 / 2025 in O.S. No.964/2011
Between:
నెమ్మలపూడి దిన్న సుబ్రహ్మణ్యం (Died) & ఇతరులు ... వాది/D.H.R
మరియు
కుందమనేని లేవి నరేంద్ర & ఇతరులు ... ప్రతివాది / J.Dr's

టు, నెమ్మలపూడి ఓంకార్‌నాథ్, తండ్రి: కీర్త పరబ్రహ్మపారావు, R/o మంతెన గ్రామం, కృష్ణా జిల్లా. పైన పేర్కొన్న E.P.No. 7/2025 in O.S.No. 964/2011 06-05-2026న తేదీన వాయిదా అయి ఉన్నది. సదరు పేర్కొన్న E.P. నందలి ప్రతివాది / J.Dr.4 నెమ్మలపూడి ఓంకార్‌నాథ్‌కు సదరు E.P. No. 7/2025 in O.S.No. 964/2011 నందలి విషయములు తెలియగలయని వాయిదా అయి ఉన్నది. కావున ప్రతివాది / J.Dr.4 వ్యక్తిగతముగా గాని, న్యాయవాది గారి ద్వారా గాని పైన పేర్కొన్న కోర్టువారి ముందు 06-05-2026న తేదీన ఉదయం 10.30 గంటలకు హాజరు అయి తనయొక్క అభ్యంతరములను తెలుపవలసినది. లేని యెడల వారి పక్షమున సదరు E.P. No. 7/2025 in O.S.No. 964/2011 తీర్మానింపబడునని తెలియజేయడమైనది.

కోర్టువారి ఉత్తర్వుల ప్రకారము
ఇట్లు తే. జోగేశ్వరరావు
వాది /D.H.R తరపున న్యాయవాది
29-1-10, 4వ పాలకొండ్రాయ వీధి, గవర్నర్‌పేట, విజయవాడ-2 సెల్: 98984 34471
విజయవాడ, తేది: 17-04-2026

ప్రకటన

నా క్లయింటు ఎన్.టి.ఆర్.జిల్లా, విజయవాడ రూరల్ మండలం, రామవరప్పాడు, డోర్ నెం.5/152రు కావురస్తుడు శాయన మృత్యుంజయరావు గారి కుమారుడు శాయన దుర్గా శ్యాంసుందరబాబు సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా.

కృష్ణాజిల్లా, గన్నవరం మండలం, జక్కుల నెక్కలం గ్రామ కావురస్తులు మాకుల (బేటు) ధర్మరాజు, మాకుల అనుసూయమ్మ గార్ల కుమార్తె మాకుల నవభారతికి చెందిన ఈ దిగువ పేర్కొనబడిన స్థిరాస్తిని నా క్లయింటు కొనుగోలు చేయుటకు నిర్ణయించి ఒక విక్రయ అంగీకార పత్రమును వారి వద్ద నుండి వ్రాయించుకొని, సదరాస్తిని రిజిస్ట్రేషన్ జరిపించుకొనుటకు సిద్ధపడియున్నాను. కావున ఈ నోటీసు ద్వారా యావన్మందికి తెలియజేయునది ఏమనగా సదరు ఆస్తిపై ఏవైనా అభ్యంతరములు ఉండియున్నచో ఈ నోటీసు జారీచేసిన పది రోజులలోపుగా దిగువ చిరునామాకు తెలియజేయవలసినది. లేనియెడల సదరు ఆస్తి ఎటువంటి తగాదాలు లేనటువంటి నిర్వివాద ఆస్తిగా భావించి నా క్లయింటు పేరిట గాని, వారి అనుమతి పొందిన వారి పేరిట గాని రిజిస్టరు జరిపించుకోగలవని తెలియజేయడమైనది.

పేర్కొన్న స్థిరాస్తి వివరములు : కృష్ణాజిల్లా, గన్నవరం సబ్-రిజిస్ట్రారు వారి యిలాక, గన్నవరం మండలం, జక్కుల నెక్కలగ్రామ ఆర్.ఎస్.నెం.4-6బి-1రు లో య.0-50ట్లు లేక హె.0.202ర్లు స్థిరాస్తి శేరి మెరక వ్యవసాయ భూమికి హద్దులు :
తూర్పు : గూడవల్లి నరసయ్య వగైరాల భూమి; దక్షిణం : పావరగూడెం రోడ్డు ; పడమర : మాకుల లోకేశ్వరరావు గారి భూమి; ఉత్తరం : మద్దినేని రాఘవరావు, మద్దినేని కృష్ణారావుగార్ల భూమి.
యీ హద్దుల మధ్య య.0-50ట్లు లేదా హె.0.202ర్లు స్థిరాస్తి శేరి మెరక వ్యవసాయ భూమి

ఎస్. మల్లేశ్వర రావు, న్యాయవాది
2 ఫ్లోర్, ఎ.ఎస్.రామారావు హోల్, గవర్నరుపేట, విజయవాడ-520002
సెల్: 98484 05232, 9948092949

లక్ష్యానికి మించి ఆదాయం

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: 2025-26 ఆర్థిక సంవత్సరంలో గన్నవరం మార్కెట్ కమిటీ ఆదాయం లక్ష్యం రూ.7.20 కోట్లు కాగా..25 శాతం వృద్ధితో రూ.8,90,44,630 ఆదాయం వచ్చినట్లు కమిటీ చైర్మన్ గూడవల్లి నరసింహారావు తెలిపారు. ఆదాయం సాధనలో గన్నవరం మార్కెట్ కమిటీ ఉమ్మడి జిల్లాలో మొదటి స్థానం, విజయవాడ రీజియన్‌లో నాలుగో స్థానం, రాష్ట్రంలో ఆరో స్థానంలో నిలిచిందని వెల్లడించారు. మార్కెట్ యార్డు ఆవరణలో గురువారం సాయంత్రం పాలకవర్గ సమావేశం జరిగింది. లక్ష్యాన్ని దాటి అదికంగా వసూళ్లు చేసిన సిబ్బందిని పాలకవర్గ సభ్యులు ప్రత్యేకంగా అభినందించారు. రానున్న రోజుల్లో వారికి ప్రోత్సాహకాలు కూడా ఇవ్వనున్నట్లు చైర్మన్ నరసింహారావు తెలిపారు. బాపులపాడు యార్డు,

సమావేశంలో నరసింహారావు తదితరులు

నున్న మ్యాంగో మార్కెట్ అభివృద్ధిపై దృష్టి సారించినట్లు చెప్పారు. ఆదాయం పెంపునకు యార్డు పరిధిలోని గోదాములను వ్యవసాయ ఉత్పత్తులు, అనుబంధ నిల్వలకు నెలవారీ ప్రాతిపదికన అద్దెకు ఇవ్వాలని నిర్ణయించారు. యార్డు అభివృద్ధితోపాటు శిథిలావస్థకు చేరిన షెడ్డులకు మరమ్మతులు చేపట్టి కల్యాణ వేదికలకు అద్దెకు ఇచ్చే అంశం, ఇతర ఆదాయ వనరుల పెంపు, పచ్చదనానికి తీసుకోవాల్సిన చర్యలపై కమిటీ చర్చించింది. కమిటీ ఉపాధ్యక్షుడు కొండేటి వెంకటేశ్వరరావు, పాలకవర్గ సభ్యులు, మార్కెటింగ్ ఏడీ ఎల్. నిత్యానందం, వ్యవసాయశాఖ ఏడీ సునీల్, స్పెషల్ గ్రేడ్ కార్యదర్శి కిశోర్ పాల్గొన్నారు.

రైలు ఢీకొని వ్యక్తి మృతి

ఉంగుటూరు, న్యూస్‌టుడే: రైలు ఢీకొని ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోయారు. ముళ్ళపాడు వద్ద ఒకరు అనుమానాస్పద స్థితిలో రైలుపట్టాలపై మృతి చెంది ఉన్నట్లు గురువారం సమాచారం అందిందని రైల్వే ఎస్సై మహబూబ్‌షరీఫ్ తెలిపారు. ఉంగుటూరుకు చెందిన మంచాల రత్తయ్య(45) బుధవారం రాత్రి ముళ్ళపాడు-చేమండ గ్రామాల మధ్య పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని అక్కడికక్కడే మృతి చెంది ఉండవచ్చన్నారు. మృతదేహానికి గుడివాడ ప్రభుత్వాసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి, కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్సై చెప్పారు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

'అసత్య ప్రచారంపై చర్యలు తీసుకోండి'

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: సామాజిక మాధ్యమాల్లో తనపై తప్పుడు ప్రచారం చేస్తున్న వ్యక్తులపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌కు గురువారం వచ్చిన ఆయన ఫిర్యాదును పోలీసులకు అందజేశారు. ఆసత్య ప్రచారాలతో తన పరువుకు నష్టం కలిగిస్తున్న వారిపై చర్యలు చేపట్టాలని కోరారు.

మడిచర్లలో ప్రజాదర్బార్ నేడు

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: మడిచర్లలో ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఆధ్వర్యంలో శుక్రవారం ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో జోగేశ్వరరావు తెలిపారు. సాయంత్రం 5 గంటలకు స్థానిక సహకార సంఘం ఆవరణలో జరిగే ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే స్వయంగా ప్రజల నుంచి విజ్ఞప్తులు స్వీకరిస్తారన్నారు

బ్యాంక్ ఆఫ్ బరోడా - తుక్కూరు బ్రాంచ్
డోర్ నెం.8-54/1, గుంటూరు మెయిన్ రోడ్డు, తుక్కూరు గ్రామం, గుంటూరు జిల్లా-522237, ఫోన్: 8977513984, మెయిల్: VJTHUL@bankofbaroda.com

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ - వేలం అమ్మకం ప్రకటన (అనుబంధం-4ఎ (రూల్ 8(6) & 9(1) చూడగలరు)

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియుఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002తో కలిసి చదవండి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) & 9(1) నిబంధనలు క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకమునకు మరియు ముఖ్యంగా ఋణగ్రహీత(లు) /తనఖాదారు(లు) మరియు హామీదారులకు తెలియజేయునది ఏమనగా ఈ దిగువ వివరించబడిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటార్ గారికి తనఖా/హామీ చేయబడిన బ్యాంక్ ఆఫ్ బరోడా యొక్క అధీకృత అధికారికి (సెక్యూర్డ్ క్రెడిటార్) స్వాధీనము చేసుకొనబడిన ఈ దిగువ చెప్పబడిన ఖాతా(లు) యొక్క మొత్తములు తగిన వసూలు చేసుకొనుటకు సదరు స్థిరాస్తులను "ఎక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "ఏదైతే ఉన్నదో అదే" మరియు "రికార్డు లేకుండా" ప్రాతిపదికన అమ్మకం జరపబడును. ఋణగ్రహీత(లు)/హామీదారు(లు)/తనఖాదారు(లు)/సెక్యూర్డ్ ఆస్తి(లు)/బకాయి మొత్తము/ రిజర్వు ధర/ ఇ-వేలం బిడ్ పెంపుదల మొత్తము వివరములు ఈ దిగువ చెప్పబడినది.

ఋణగ్రహీత/ తనఖాదారు/హామీదారు పేర్లు మరియు వివరాలు	స్థిరాస్తి వివరములు ఏమైనా తెలిసిన భారాలు ఉంటే వాటితో సహా	బకాయి మొత్తము	ఇ-వేలం తేది మరియు సమయం	రిజర్వు ధర, ధరావత్తు మరియు బిడ్ పెంపుదల	స్వాధీనం యొక్క స్వభావము స్వాధీనత/ భౌతిక	ఆస్తి తనిఖీ యొక్క తేది &సమయం
ఋణగ్రహీత : శ్రీ నుండేటి సుందర్ కుమార్, తండ్రి: శ్రీ ఎన్. వసంతరావు, డి.నెం.6-283, లిబర్టీ నగర్, పోరంకి రూరల్, పోరంకి, విజయవాడ, విజయవాడ(రూరల్), యనమలూర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్ -521137	షెడ్యూలు-ఎ : కృష్ణా జిల్లా, ప్రస్తుతం ఎన్‌టిఆర్ జిల్లా, విజయవాడ రిజిస్ట్రేషన్ జిల్లా, శ్రీ గుణదల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వారి పరిధిలో, విజయవాడ రూరల్ మండలంలోని నిడమానూరు గ్రామ పంచాయతి పరిధి, నిడమానూరు గ్రామం, డి.నెం.1-49, ఆర్.ఎస్ నెం.119/3 నందలి 266-66 చదరపు లేదా 222-95 చదరపుల స్థలం అందులో నిర్మించబడిన "లాస్టవెస్ట్" అపార్ట్‌మెంట్‌కు సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు: తూర్పు : ఇతరులకు చెందిన ఆస్తి, దక్షిణం : 20 అడుగుల వెడల్పు గల పంచాయతీ రోడ్డు, పడమర : వంగవూటి సాంబశివరావు మరియు ఇతరులు, ఇతరులకు అమ్మిన ఆస్తి, ఉత్తరం : మునుమంరి రాజ్యలక్ష్మి చెందిన ఆస్తి. ఈ హద్దుల మధ్య 266-66 చదరపు లేదా 222-95 చదరపుల విస్తీర్ణమునల స్థలము అందులో "లాస్టవెస్ట్" అపార్ట్‌మెంట్ పేరుతో నిర్మించిన ఐహుళ అంతస్తుల భవనము కలదు. షెడ్యూలు-బి పైన తెలిపిన షెడ్యూలు-ఎ నందలి మొత్తం 266-66 చదరపులలో డి.నెం.1-49తో నిర్మించబడిన "లాస్టవెస్ట్" అపార్ట్‌మెంట్ 4వ అంతస్తులోని అపార్టుమెంట్ నెం. 502 నందలి 1050 చదరపుల విస్తీర్ణంలో అన్ని రామన్ మరియు అమ్మకి హక్కులు, కామన్ మరియు ఉమ్మడి సౌకర్యములు, కామన్ ఏరియా, స్టిల్ట్‌ఫ్లోర్ పార్కింగ్ నందు ఒక కార్ పార్కింగ్ ఏరియా, ఇన్ని ఉపరితలములు మరియు అనుబంధపు హక్కులతో పాటు గల ఫ్లాట్ నెం.502 180 చదరపుల కామన్ ఏరియా, 30 చదరపుల పార్కింగ్ ఏరియా గల ఫ్లాట్ నెం.502కు సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు: తూర్పు : తూర్పువైపారము, దక్షిణం : ఉమ్మడి వరండా కొంతమేర, మెట్లమార్గం కొంతమేర, లిఫ్ట్ కొంతమేర, పడమర : తూర్పువైపారము, ఉత్తరం : తూర్పువైపారము. ఈ హద్దుల మధ్య "లాస్టవెస్ట్" అపార్ట్‌మెంట్ 4వ అంతస్తులోని 1050 చదరపుల విస్తీర్ణంలో అన్ని రామన్ మరియు అమ్మకి హక్కులు, కామన్ మరియు ఉమ్మడి సౌకర్యములు, కామన్ ఏరియా, స్టిల్ట్‌ఫ్లోర్ పార్కింగ్ నందు ఒక కార్ పార్కింగ్ ఏరియా, ఇన్ని ఉపరితలములు మరియు అనుబంధపు హక్కులతో పాటు గల ఫ్లాట్ నెం.502	డి.09-10-2025 నాటికి రూ.45,97,074.80 పై (అక్షరాల నలభై ఐదు లక్షల తొంభైఏడు వేల డెబ్బైనాలుగు రూపాయలు మరియు పైనలు ఎనభై మాత్రమే) వడ్డీ డి. 10-10-2025 నుండి వర్తించని వడ్డీ ఖర్చు ఇతర ఖర్చులు కలుపుకొని మరియు చెల్లించేవాడికి అయ్యే ఇతర ఖర్చులు మొదలగు.	21-05-2026 మధ్యాహ్నం 02.00 గం.ల నుండి సాయం 06.00 గం.ల వరకు (విక్రయం పూర్తయ్యే వరకు ప్రతి సారి 3 నిమిషాల పొడిగింపు సదుపాయం పొడిగింపు)	రిజర్వు ధర : రూ.35,48,000/- ధరావత్తు : రూ.3,54,800/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.20,000/-	నిర్మాణాత్మక	డి.15-05-2026 నుండి డి.20-05-2026 వరకు ఉ 11.00 గం.ల నుండి సాయం 04.00 గం.ల వరకు(ముందస్తు అపాయింట్‌మెంట్ తో మాత్రమే)

ఇతర వివరాల కోసం ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయగలరు.

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క బ్యాంక్ వెబ్‌సైట్ : https://www.bankofbaroda.bank/e-auction.htm మరియు ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్ : https://Baanknet.com లింకును చూడగలరు. ఆసక్తి గల బిడ్డర్లు అధీకృత అధికారిని మొబైల్ నెం.: 8977513984 నందు సంప్రదించగలరు.

స్థలము : తుక్కూరు, తేది : 16-04-2026 సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా.

9వ వర్ధంతి